# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 09.05.2025 | 24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,77800 | 32 °C | సంపుటి:3 | సంచిక:137

www.vishalabharati.com




## ఢిల్లీలో హైఅలర్ట్

- ప్రజలెవరూ బయటతిరగవద్దని ఆదేశం
- ఇండియా గేట్ సహా అన్ని ప్రదేశాలను మూసివేత
- ఢిల్లీలో ఉద్యోగులకు సెలవులు రద్దు

..మిగతా 2 లో

# వార్ వన్ సైడ్

## పాక్‌కు దబిడి దిబిడే.. వనుకు పుట్టించిన భారత్

గురువారం సాయంత్రం జమ్మూకశ్మీర్ సహా పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పాకిస్థాన్ మొదటగా దాడులకు తెగబడింది. జమ్మూ ఎయిర్ పోర్టుతో పాటు జైసల్మేర్ విమానాశ్రయం లక్ష్యంగా దాడులకు యత్నించింది. వీటిని భారత సైన్యం ధీటుగా ఎదుర్కొంది. దాయాది డ్రోన్లను ఎప్పటికప్పుడు నిర్వీర్యం చేసింది. అంతకుముందు పాకిస్థాన్‌కు చెందిన ఓ ఎఫ్-16 యుద్ధ విమానాన్ని భారత రక్షణ వ్యవస్థ కూల్చివేసింది. వీటితో పాటు రెండు జేఎఫ్-17 యుద్ధవిమానాలను సైతం దెబ్బతీసింది.



### ఆపరేషన్ సిందూర్ ఆగదు


- 9 ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించాం
- 100మంది ఉగ్రవాదులు హతం
- అఖిలపక్ష భేటీలో రాజానాథ్ సింగ్



..మిగతా 2 లో

### మొదలుపెట్టింది పాకిస్థానే

- 16 మంది పౌరుల మృతి
- సరిహద్దుల్లో పాక్ కాల్పులు
- పాక్ ఉగ్ర బుద్ధిపై విక్రమ్ మిస్రీ ఫైర్



..మిగతా 2 లో

- జమ్మూ లక్ష్యంగా మొదట పాక్ డ్రోన్ దాడులు
- ఇరుదేశాల సరిహద్దుల్లో ఉద్రిక్తత
- అప్రమత్తంగా భారత ఆర్మీ
- కరాచీ పోర్టుపై భారత్ బాంబుల వర్షం
- విమానాల రాకపోకలను నిషేధించింది
- దూసుకొచ్చిన పాక్ ఎఫ్-16 ఫైటర్ జెట్లు, డ్రోన్లు
- విజయవంతంగా కూల్చేసిన ఎస్-400
- త్రివిధ దళాధిపతులు, సీడీఎస్‌తో రాజ్‌నాథ్ సింగ్ భేటీ
- అజిత్ దోవల్‌తో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ప్రధాని

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పాకిస్థాన్ వాయుసేనకు చెందిన ఎఫ్16 సూపర్‌సోనిక్ విమానం అక్కడి సర్గోధ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి టేకాఫ్ అయ్యింది. అదే సమయంలో భారత్‌కు చెందిన ఎస్ఏఎం రక్షణ వ్యవస్థ.. ఆ యుద్ధ విమానాన్ని కూల్చి వేసింది. పాక్ ఫైటర్ జెట్‌ను సజీవంగా పట్టుకుంది. జమ్మూతో పాటు పంజాబ్, రాజస్థాన్‌లలో పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులు ఉద్ధృతం చేస్తున్న వేళ భారత సైన్యం కూడా గగనతల రక్షణ వ్యవస్థలను రంగంలోకి దించింది. ఎస్400 సుదర్శన చక్ర, ఎల్70, జెడ్ఎస్‌యూ23తోపాటు షిల్కా గగనతల రక్షణ వ్యవస్థలను మోహరించింది. భారత్‌పాక్ సరిహద్దుల్లో కాల్పులు కొనసాగుతున్నాయి. పాక్ దాడుల నేపథ్యంలో భారత్ ప్రతి దాడులకు దిగింది. లాహోర్, ఇస్లామాబాద్, సియాల్ కోట్, పెషావర్ నగరాలతో పాటు, కరాచీ పోర్టుపై మిసైల్ డ్రోన్లను ప్రయోగించింది. లాహోర్‌లోని పాకిస్థాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను పూర్తిగా ధ్వంసం చేసింది. అలాగే ఇస్లామాబాద్‌లోని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నివాసం సమీపంలో భారీ పేలుళ్లు జరిపింది. దీంతో పాక్ ప్రధాని భయంతో తన ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పాక్ సైన్యం అతనిని సురక్షిత ప్రదేశానికి తరలించింది. అలాగే కరాచీ పోర్టుపై భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రాంత్ బాంబుల వర్షం కురిపించింది. దాదాపు 10 భారీ నౌకలు ధ్వంసమయ్యాయి. దీంతో పాటు పెషావర్ నగరంలోని నాలుగు ప్రదేశాల్లోనూ భారీ పేలుళ్లు జరిగాయి. పాకిస్థాన్ ప్రధాన నగరాల్లో బ్లాకౌట్ ప్రకటించింది. ఈ దాడులు ఇంకా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. పాకిస్థాన్‌భారత్ దాడుల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో హై అలర్ట్

..మిగతా 2 లో



## అయోధ్య, కాశీలో తెలుగువారికి ప్రత్యేక వసతులు

- ఏటా లక్షలాదిగా భక్తులు
- యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ కి ఎంపీ లక్ష్మణ్ వినతి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్తరాది ఆలయాల సందర్శనకు ఏటా లక్షలాదిగా భక్తులు తరలివెళ్తుంటారు. అక్కడ సరైన వసతులు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో

..మిగతా 2 లో



## హైడ్రా అంటే కొందరికి కడుపు మంట

- ఆక్రమదారులను అడ్డుకోవడానికే హైడ్రా
- బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్ ప్రభుత్వం
- చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదు
- 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

..మిగతా 3 లో

## భారత్ సహనాన్ని పరీక్షించోవద్దు

- భారత సైన్యానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం సంఘీభావ ర్యాలీ
- సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ
- 140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటే
- పాకిస్థాన్ ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేసిన సిందూర్
- ఒకే గొంతుకై, ఒకే స్వరంతో గళం వినిపిద్దాం
- పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలి
- ముష్కరుల దాడిలో అమరులైన వారికి అంజలి ఘటించారు
- సీఎం రేవంత్ రెడ్డి




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశంపై దాడికి పాల్పడిన వారిని పూర్తిస్థాయిలో నిర్మూలించే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం సంఘీభావ ర్యాలీ నిర్వహించింది. సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు నిర్వహించిన ర్యాలీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భారత సైన్యానికి నైతిక మద్దతు తెలిపే

..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
09.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## అయోధ్య, కాశీలో తెలుగువారికి ప్రత్యేక వసతులు

తరువాయి భాగం: ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అయోధ్య రామమందిరం, వారణాసిలోని కాశీ విశ్వనాథుని దర్శనానికి వెళ్లే తెలుగు భక్తుల ఇబ్బందులను యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ దృష్టికి బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తీసుకెళ్లారు. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తుల కోసం ప్రత్యేక వసతుల కల్పించాలని ముఖ్యమంత్రి యోగికి వినతి పత్రం అందజేశారు. కాశీ, అయోధ్య వెళ్లే భక్తులకు తక్కువ ధరలకు సురక్షితమైన వసతి, భోజనం, పార్కింగ్, గృహాల వంటివి అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్ల అవసరం ఉందని సీఎంకు లక్ష్మణ్ వివరించారు. ప్రత్యేకంగా తెలుగు వారి కోసం కాశీ, అయోధ్యలో వసతి, భోజన, పార్కింగ్, గృహాల వంటి నిర్మాణాలకి అవసరమైన, కనీసం 200 చదరపు గజాల నుంచి 1 ఎకరం వరకు భూమి కేటాయించాలని కోరారు. భూమిని కేటాయించిన తర్వాత, అవసరమైన వసతుల కోసం తన సొంత ఎంపీ ల్యాడ్స్ నిధులు లేదా ఇతర సంబంధిత నిధుల సాయంతో నిర్మాణాలు చేపడతానని లక్ష్మణ్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ముఖ్యంగా తెలంగాణ నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో ఉండటంతో వారిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రతిపాదనను తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.యూపీ రాజధాని లక్నోలో సీఎం యోగిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చారు. దీనిపై సీఎం యోగి ఆదిత్యనాథ్ సానుకూలంగా స్పందించారని.. త్వరలోనే భక్తుల యాత్రను మరింత సౌకర్యవంతంగా మార్చడమే కాకుండా, తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచేలా సౌకర్యాలు కల్పిస్తామని లక్ష్మణ్ అన్నారు.



# వార్ వన్ సైడ్

తరువాయి భాగం

ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగుల సెలవులన్నీ రద్దు చేశారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు ఢిల్లీ నుంచి జమ్మూ వెళ్లే రైళ్లన్నీ నిలిపివేశారు. రాజస్థాన్, గుజరాత్, పంజాబ్ వెళ్లే వాహనాలను నిలిపివేశారు.

**ఎయిర్ పోర్టుల్లో భద్రత కట్టుదిట్టం**

పాక్ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో భారత్‌లోని అన్ని ఎయిర్‌పోర్టుల్లో హైఅలర్ట్ ప్రకటించారు. పారామిలిటరీ దళాల డైరెక్టర్ జనరల్స్‌తో హోమ్ మంత్రి అమిత్ షా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎయిర్‌పోర్టుల్లో కట్టుదిట్టమైన భద్రతల కొనసాగిస్తూ నిరంతరంగా అప్రమత్తత వహించాలని సీఐఎస్‌ఎఫ్ డీజీ ఆర్ఎస్ భట్టీకి సూచించారు. ఇక పాక్ దాడుల ముప్పు ఎక్కువగా ఉన్న శ్రీనగర్, చండీగఢ్, అమృత్‌సర్, లూథియానా, పాటియాలా, శిమ్లా తదితర ప్రాంతాల్లో ఎయిర్‌పోర్టులను మూసివేశారు. పాక్‌తో అంతకంతకూ పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ ఎయిర్ ఇండియా ప్రయాణికులకు అత్యవసర సూచనలు జారీ చేసింది. విమానాల చెకిన్‌లు ప్రయాణ సమయానికి 75 నిమిషాల ముందే మూసేస్తారని పేర్కొంది. ప్రయాణ సమయానికి మూడు గంటలకు ముందే ఎయిర్‌పోర్టుకు చేరుకోవాలని ఆదేశించింది. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సూచన మేరకు ఎయిర్‌పోర్టుల్లో భద్రత మరింత కట్టుదిట్టం చేసిన నేపథ్యంలో ప్రయాణికులకు ఈ మేరకు ఎయిర్ ఇండియా సూచనలు జారీ చేసింది.



# ఢిల్లీలో హైఅలర్ట్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పాకిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీలో హైఅలర్ట్ విధించారు. ఇండియా గేట్ సహా అన్ని ప్రదేశాలను మూసివేశారు. ఆయా ప్రాంతాల్లో భద్రతను పెంచారు. అన్ని ప్రముఖ ప్రదేశాల్లో జనసంచారం నిషేధించారు. ప్రజలెవరూ బయటతిరగవద్దని ఆదేశించారు. భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రికత్తల నేపథ్యంలో ఇప్పటికే ఢిల్లీలో ఉద్యోగులకు సెలవులు రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో.. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఏ అధికారికీ సెలవులు ఇవ్వద్దని స్పష్టం చేసింది.

ఇప్పటికే సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తమై.. పలు జిల్లాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశాయి. సరిహద్దు జిల్లాల్లోని స్కూళ్లు, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాయి. పంజాబ్ ప్రభుత్వం అక్కడి పోలీసు సిబ్బందికి సెలవులు రద్దు చేసింది. హరియాణాలోనూ పోలీసు సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ఉద్యోగులకు సెలవులు రద్దు చేశారు. రాజస్థాన్ ప్రభుత్వం కూడా పోలీసులు, ఇతర శాఖల ఉద్యోగుల సెలవునుల రద్దు చేసింది. బార్మర్, జైసల్మేర్, జోధ్‌పూర్ సహా పలు జిల్లాల్లో రాత్రి 9 గంటల నుంచి ఉదయం వరకు బ్లాక్‌అవుట్‌ను అమలు చేస్తున్నారు. గుజరాత్ తీర ప్రాంతంలోనూ భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసుల సెలవులను రద్దు చేశారు. సెలవుల్లో ఉన్నవారిని తక్షణమే విధుల్లో చేరాలని ఆదేశించారు.

ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్‌పై పాకిస్థాన్ దాడులకు తెగబడింది. గురువారం రాత్రి సత్వారీ, సాంబా, ఆర్ఎస్ పురా, అర్నియా సెక్టార్లలో పాక్ క్షిపణి దాడులకు ప్రయోగించింది. అయితే పాక్ దాడులను భారత సైన్యం సమర్థంగా తిప్పికొడుతోంది. పాకిస్థాన్ ప్రయోగించిన ఎనిమిది మిస్సైల్స్‌ను విరోచితంగా కూల్చివేసింది. అలాగే రాజస్థాన్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్15 యుద్ధవిమానాన్ని కూడా కూల్చివేసినట్లు తెలుస్తోంది. వీటితో పాటు రెండు జేఎఫ్17 యుద్ధ విమానాలను సైతం కూల్చివేసిందని సమాచారం. అయితే ఈ దాడుల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని భారత రక్షణ శాఖ స్పష్టం చేసింది. దేశ ప్రజల రక్షణ, సమగ్రతను కాపాడేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు వెల్లడించింది.

## ఐదు నెలల శిక్షణతో ఉద్యోగాలకు సంసిద్ధత

- జేఎన్‌టీయూహెచ్-టీసీఎస్ అయాన్ ఒప్పందం
- ఐటీమంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు 'ప్లేస్‌మెంట్ సక్సెస్ ప్రోగ్రాం' కింద ఐదు నెలలపాలు శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అయాన్(టీసీఎస్ ఐఓఎన్)యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గురువారం సచివాలయంలో మంత్రి సమక్షంలో ఇందుకు సంబంధించి జేఎన్‌టీయూహెచ్ టీసీఎస్ అయాన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పి యువతను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.

'సాంకేతిక నైపుణ్యాలు లేకుండా డిగ్రీలతో ఉద్యోగాలు రావడం కష్టమని పేర్కొన్నారు. ఏదో ఒక అంశంలో నైపుణ్యం ఉంటే ఉద్యోగాలు వాటికవే పరుగెత్తుకుంటూ వస్తాయని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద మంథని జేఎన్‌టీయూ విద్యార్థులను ఎంపికచేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో టీసీఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి, సిల్ ఎడ్యుకేషన్ బిజినెస్ హెడ్ సృమతి ముల్యే, జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ కిషన్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ఆగదు

- 9 ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించాం
- 100మంది ఉగ్రవాదులు హతం
- అఖిలపక్ష భేటీలో రాజ్నాథ్ సింగ్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆపరేషన్ సిందూర్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ పేరిట గట్టిగా బదులిచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఆ ఆపరేషన్ గురించి వివరించేందుకు గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన అఖిలపక్ష భేటీకి పలువురు నేతలు హాజరయ్యారు. ఆ సమయంలో ఆపరేషన్ సిందూర్పై రక్షణ మంత్రి రాజ్నాథ్ రాజకీయ పార్టీలకు వివరించారు.

అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత అఖిల పక్ష భేటీ జరగడం ఇది రెండోసారి. కేంద్రం తరపున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఆయనే ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించారు. తొమ్మిది ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. దీనికి సంబంధించిన మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నాం. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండన్న ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేం. ఈ ఉద్రిక్తతలను పెంచాలన్న ఉద్దేశం మాకు లేదు. కానీ పాక్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాత్రం వెనక్కి తగ్గేదే లేదు" అని తెలిపారు.

**ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో!**

అఖిలపక్ష సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ వివరాలు, ప్రభుత్వ ఉద్దేశాలను రక్షణమంత్రి ప్రతిపక్ష నేతలకు వివరించారని తెలిపారు. ఇది కొనసాగుతున్న ఆపరేషన్ గనుక సాంకేతిక అంశాలను ఆయన వెల్లడించలేకపోయారని అన్నారు. ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో వ్యవహరించాయని కొనియాడురు. ఈ అంశంలో రాజకీయాలకు తావు లేదని రిజిజు వెల్లడించారు.

**క్యంగా నిలబడుతాం: రాహుల్**

ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు ఐక్యంగా నిలిచి ప్రభుత్వానికి అండగా ఉంటున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. దేశం కోసం కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కొనసాగుతోందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారని రాహుల్ పేర్కొన్నారు.

మరోవైపు, ఆపరేషన్ సిందూర్పై సందేశం ఇవ్వాడానికి పార్లమెంటు సమావేశాన్ని నిర్వహించాలని రాహుల్ డిమాండ్ చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. సమావేశానికి మోదీ హాజరు కాకపోవడం పట్ల ఖర్గే నిరాశ వ్యక్తం చేశారు. "ప్రధాని పాల్గొని ఉగ్రవాదంపై చర్య గురించి క్లుప్తంగా మాట్లాడాలని మేం కోరుకున్నాం. ధైర్యసాహసాలు ప్రదర్శించిన జవాన్లకు మేం వందనం చేస్తున్నాం" అని ఖర్గే అన్నారు.

**ఇండియన్ ఆర్మీకి అభినందనలు**

అఖిల పక్ష సమావేశం తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఈ ఆపరేషన్లో పాల్గొన్న సైన్యానికి అభినందనలు తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్, పీవోకేలోని 9 ఉగ్రస్థావరాల్లో జరిపిన దాడుల్లో భారీగా ఉగ్రవాదులు హతమయ్యారని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రకటించారు. ఉగ్రస్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేశామని తెలిపారు. ఇండియన్ ఆర్మీ కచ్చితత్వంతో గుర్తించి ధ్వంసం చేయడం ప్రశంసనీయమన్నారు. ఈ ఆపరేషన్లో పాల్గొన్న సైన్యానికి అభినందనలు తెలిపారు.

"దాడుల్లో అమాయకులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకున్నాం. మన సైనికులు చూపిన ధైర్యసాహసాలు భారత్‌కు గర్వకారణం. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఔట్ సోర్సింగ్ చేస్తోంది. సైనిక సంపత్తిలో రాశివాసి పరంగా మెరుగయ్యాం. మన వద్ద ఎంతో నైపుణ్యమున్న సైన్యం, నాణ్యమైన ఆయుధాలు ఉన్నాయి. ఆయుధ తయారీలో భారత్ చాలా వరకు స్వయంసమృద్ధి సాధించింది. స్వయం సమృద్ధి సాధించి ప్రపంచ మార్కెట్‌లోకి అడుగు పెడుతున్నాం. ఆయుధ తయారీలో బ్రాండ్ భారత్ తనదైన గుర్తింపు పొందింది."

**--రాజ్నాథ్ సింగ్, రక్షణ మంత్రి**

**'రూ.25 వేల కోట్ల ఆయుధ ఎగుమతులు- రూ.50 వేల కోట్లకు చేరాలి'**

ఈ సందర్భంగా భారత్ ఆయుధాల ఎగుమతుల గురించి రాజ్నాథ్ సింగ్ మాట్లాడారు. రూ.24 వేల కోట్ల విలువైన ఆయుధాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. ఆయుధాల ఎగుమతి విలువను రూ.50 వేల కోట్లకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. భారత ఆయుధ సంపత్తి గొప్పదనాన్ని త్వరలోనే ప్రపంచం గుర్తిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయుధ తయారీలో నాణ్యత పెంచేందుకు ఏఐ, మిషన్‌లెర్నింగ్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వాడాలని సూచించారు. "2014లో మోదీ అధికారంలోకి వచ్చాక రక్షణశాఖ సాధికారతకు కృషిచేశారు. ఏదైనా దేశం రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించకపోతే పూర్తి స్వాతంత్ర్యం రానట్లే. రక్షణ కోసం దిగుమతులపై ఆధారపడితే ఆత్మస్థైర్యం సన్నగిల్లినట్లే. విదేశాల నుంచి ఆయుధాలు కొనుగోలు చేస్తే మన రక్షణను ఔట్‌సోర్సింగ్ చేసుకున్నట్లే" అని రాజ్నాథ్ సింగ్ వివరించారు.

# మొదలుపెట్టింది పాకిస్థానే

- మేం స్పందిస్తున్నాం అంతే
- సరిహద్దుల్లో పాక్ కాల్పులు
- 16 మంది పౌరుల మృతి
- ఆపరేషన్ సిందూర్‌లో పాక్ సామాన్య పౌరులు చనిపోయారనేది అవాస్తవం
- పాక్ ఉగ్ర బుద్ధిపై విక్రమ్ మిస్రీ ఫైర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పహల్గాం ఉగ్రదాడితో ఏప్రిల్ 22న ఉద్రిక్తతలను పాకిస్తాన్ ఆజ్యం పోయబట్టే భారత్ ఇంకా స్పందించాల్సి వస్తోందని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. బుధవారం అర్ధరాత్రి డ్రోన్లు, మిస్సైళ్లతో భారత్‌పై దాడికి పాకిస్థాన్ యత్నించిందని ఆయన తెలిపారు. పాకిస్థాన్ దాడులను భారత గగనతల రక్షణ వ్యవస్థ బలంగా తిప్పికొట్టిందన్నారు. ఇందుకు ప్రతిగా భారత్ నిర్వహించిన ఆపరేషన్‌లో లాహోర్‌లోని గగనతల రక్షణ వ్యవస్థ నిర్వీర్యం అయిందని ఆయన పేర్కొన్నారు. గురువారం దిల్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఈవివరాలను విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ‘‘పాకిస్తాన్ ప్రస్థానమే అబద్ధాలతో మొదలైంది. అసత్య ప్రచారాలు చేయడం పాకిస్థాన్‌కు అలవాటే. ఆపరేషన్ సిందూర్ అనేది పాక్ దుశ్చర్యకు సమాధానం మాత్రమే. పౌరులను కాపాడుకునే భారత హక్కును ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయి. అనేక దేశాలతో భారత్ సంప్రదింపులు జరుపుతోంది. పహల్గాం దాడిపై బదులిచ్చే హక్కు భారత్‌కు ఉంది’’ అని ఆయన తేల్చి చెప్పారు. ‘‘సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘిస్తోందని పాక్ దుష్ప్రచారం చేస్తోంది. భారత్ 60 ఏళ్లుగా ఆ ఒప్పందాన్ని గౌరవించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పాక్ ప్రోత్సహిస్తున్నందుకే ఒప్పందాన్ని రద్దు చేశాం’’ అని విక్రమ్ మిస్రీ చెప్పారు.

సరిహద్దుల్లో పాక్ కాల్పులు 16 మంది పౌరుల మృతి ఆపరేషన్ సిందూర్‌లో పాక్ సామాన్య పౌరులు చనిపోయారనేది అవాస్తవం. ప్రార్థనా స్థలాలపై దాడి చేశామనేది కూడా వాస్తవం కాదు. కొన్ని ప్రార్థనా స్థలాలను పాక్ దుర్వినియోగం చేస్తూ ఉగ్రవాద స్థావరాలుగా మార్చుకుంది. పాకిస్థాన్ మాత్రం సిక్కులు లక్ష్యంగా పూంఛ్ సెక్టార్‌లో గురుద్వారాలపై దాడులు చేస్తోంది. పాకిస్థాన్ బుధవారం రాత్రి గురుద్వారాపై చేసిన దాడుల్లో ముగ్గురు సిక్కులు చనిపోయారు. భారత సామాన్య పౌరులపైనా పాకిస్థాన్ సైన్యం దాడులు చేస్తోంది’’ అని విక్రమ్ మిస్రీ తెలిపారు. ‘‘ఎల్ఓసీ వెంట పాకిస్తాన్ కవ్వింపు చర్యలు ఏప్రిల్ 22 నుంచి కొనసాగుతున్నాయి. అక్కడ మోర్టార్లు, భారీ ఆయుధాలతో పాక్ ఆర్మీ కాల్పులు జరుపుతోంది. ఈ దాడుల్లో సరిహద్దు గ్రామాలకు చెందిన 16 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులు ఉన్నారు’’ అని ఆయన వివరించారు.

**ఐరాసకు ఆధారాలు ఇచ్చాం**

‘‘తమ దేశంలో ఉగ్రవాదులు లేరని పాకిస్థాన్ చెప్పుకుంటోంది. పహల్గాం ఉగ్రదాడికి తామే బాధ్యులమని పాక్‌తో లింకులున్న ది రెసిస్టన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) రెండుసార్లు ప్రకటించింది. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తోయిబా ముసుగు సంస్థ. దీనిపై తగిన ఆధారాలను భారత్ ఇప్పటికే ఐరాసకు సమర్పించింది. టీఆర్ఎఫ్ గురించి ఐక్యరాజ్య సమితికి వివరించాం. కేవలం ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని చెప్పాం’’ అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

పాక్ దాడికి యత్నించిన ప్రాంతాలివీ : సోఫియా ఖురేషి

‘‘అర్ధరాత్రి డ్రోన్లు, మిస్సైళ్లతో భారత్‌పై దాడికి పాక్ యత్నించింది. అవంతిపొరా, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూథియానా, ఆదంపూర్, బఠిండా, చండీగఢ్, నల్, ఫలౌడి, ఉత్తర్‌లయ్, బుచ్ ప్రాంతాలపైనా ఎటాక్ చేసేందుకు యత్నించింది. కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంఛ్, మెందార్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొట్టింది’’ అని భారత ఆర్మీ తరపున కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం, 09.05.2025 హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# ప్రజల అభిప్రాయ సేకరణ క్యూఆర్ కోడ్

- స్కాన్ లో ఉత్తమ పోలీస్ స్టేషన్ గా బాలానగర్ ఎంపిక



**కూకట్ పల్లి, విశాలభారతి:** పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఎన్నో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పోలీసశాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు, పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ లభిస్తోందా? ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఇటీవల కొత్త ప్రయత్నం క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ విధానాన్ని చేపట్టింది.ఇటీవల ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా డీజీపీ ఆఫీస్ ప్రతినిధులు రాష్ట్ర పరదిలో 10 ఉత్తమ పోలీస్ స్టేషనలను ఏమిపిక చేశారు. అందులో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికైందని సీఐ నర్సింహా రాజు పత్రిక ప్రకటనలో గర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, తమ పనితీరును స్వయంగా తెలుసుకుని మెరుగుపరుచుకోవాలని అందుకు ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ను ప్రవేశపెట్టినట్టు సీఐ పేర్కొన్నారు. రాష్ట్రంలో 9వ స్థానం సాధించినందుకు స్థానిక ప్రజలకు, సిబ్బందికి, ప్రజలు తమ పై ఉంచిన నమ్మకాన్ని, ఆధరణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క ఘనత సాధించడంలో సైబరాబాద్ సిపి, బాలానగర్ డీసీపీ, ఏడీసీపీ, ఏసీపీ, ఇతర ఉన్నత అధికారుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. దీనికి సంబంధించి ఈ నేల 17వ తేదీన డీజీపీ కార్యాలయంలో బహుమతి పురస్కారం ఉందని అన్నారు.పోలీసుల సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణలో క్యూఆర్ కోడ్ను ప్రజలు స్కాన్ చేస్తే ఇంగ్లిషు, తెలుగులో పోలీసుల గురించి పలు ప్రశ్నలకు సమాధానాలు టైప్ చేసి పంపవచ్చు లేదా వాయిస్ ద్వారా అయినా సమాధానం ఇవ్వవచ్చు. ఈ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఆయా పోలీస్ స్టేషన్ల పని తీరుపై ర్యాంకులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

## ఎన్వీ రమణ విభిన్న వర్గాల ప్రజాదరణ

విశాలభారతి, స్టేట్ బ్యూరో; జస్టిస్ ఎన్వీ రమణ ప్రజల నిజమైన ప్రధాన న్యాయమూర్తి అని సుప్రీంకోర్టు కాబోయే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశంసించారు. సమాజంలోని విభిన్న వర్గాల ప్రజల్లో ఆయనకు ఉన్న ప్రజాదరణ మరెవరికీ లేదన్నారు. న్యాయ వ్యవస్థను సామాన్యులకు చేరువ చేయడంలో ఆయన కృషి ఎనలేనిదని జస్టిస్ ఎన్వీ రమణ ప్రసంగాల సంకలనంగా రూపొందించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కొనియాడారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ప్రసంగాల సంకలనంతో రూపొందించిన ''నెరేటివ్స్ ఆఫ్ ద బెంచ్, ఏ జడ్జ్ స్పీక్స్'' పుస్తక విడుదల కార్యక్రమం దిల్లీలో ఘనంగా జరిగింది. బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో సుప్రీంకోర్టు కాబోయే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




# భారత్ సహనాన్ని పరీక్షించోవద్దు

**తరువాయి భాగం**

సంఘీభావ ర్యాలీలో రేవంత్ రెడ్డి ముందుండి నడిచారు. ఆ కార్యక్రమానికి సైన్యం, నౌకాదళం, వైమానిక దళానికి చెందిన అధికారులు, సచివాలయ ఉద్యోగులతోపాటు పెద్దసంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ముష్కరుల దాడిలో అమరులైన వారికి అంజలి ఘటించారు. దేశ పౌరుడిగా మన సాయుధ దళాలకు అండగా నిలుస్తున్నామన్న ఆయన అంతా ఒకే గొంతుకై, ఒకే స్వరంతో గళం వినిపిద్దామని పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకుంటే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లేనని, ఈ భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లేని అన్నారు. 140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటేనని అన్నారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటంలో అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా సందేశం : ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీల మధ్య భిన్న అభిప్రాయాలు ఉండాలని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని తెలిపారు. ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక గొప్ప దేశంగా నిలబడిందని, భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దని పేర్కొన్నారు. పహల్గాంలో మహిళల సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్ సరైన జవాబు అని తెలిపారు. భారత్ తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదని హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉందని, ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నామని అన్నారు.


"140 కోట్ల మంది భారతీయులమంతా ఒక్కటే. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటంలో అందరూ ఏకం కావాలి. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పాలి. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీల మధ్య భిన్న అభిప్రాయాలు ఉండాలి. ప్రపంచ దేశాల్లోనే భారత్ ఒక గొప్ప దేశంగా నిలబడింది. భారత్ అనుసరిస్తున్న శాంతి విధానానికి పరీక్ష పెట్టొద్దు. పహల్గాంలో మహిళల సిందూరం తుడిచిన వాళ్లకు ఆపరేషన్ సిందూర్ సరైన జవాబు. భారత్ తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదు." రేవంత్ రెడ్డి, సీఎం





# ఎవరిది నిర్లక్ష్యం ఎందుకింత లేటు

- చిల్పకుంట్ల పిఎసిఎస్ (సొసైటీ) ఆధ్వర్యంలో నడుస్తున్న ఐకెపి సెంటర్
- నెలలు గడుస్తున్నా కానీ కాంటాలు
- కాంటాలు కాక నూతనకల్ ఐకెపికి తరలిస్తున్న రైతులు
- ధర్నాలు రాస్తారోకలు చేసిన పట్టించుకోని అధికారులు
- ఉన్నతాధికారులు స్పందించి వడ్లను కాంటాలు త్వరగా అయ్యేలా చూడండి
- బస్తాలు లారీలు రావాలని వేడుకుంటున్నా రైతులు



**నుతనకల్ ,విశాలభారతి:** నుతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం నుండి రైతు ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం కనిపించింది. రైతులు వరి కోత కోసి చిల్పకుంట్లలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాన్ని తీసుకొచ్చి కూడా 20 నుంచి 25 రోజులు దాటింది కానీ నేటి వరకు కాంటాలు కాకపోవడం తో విసిగి చెందిన రైతు ఇలా జెసిబి సాయంతో వేరే ప్రాంతానికి ట్రాక్టర్లు తరలిస్తున్నారు.ధాన్యం ఎందుకు కొనట్లేదని రైతు అడిగినప్పుడు కొన్నిసార్లుతేమశాతం రావడంలేదని కొన్ని సందర్భాల్లో లారీలు రావడం లేదని వచ్చిన లారీలను మిల్లర్లు దించుకోవడంలేదని కొన్ని సందర్భాల్లో గోనెబస్తాలు రావడంలేదని ఇలా ప్రతిసారి ఏదో ఒక సాకు చూపించి అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని అన్నారు. ఒకసారి మండల కేంద్రంలోని దంతాలపల్లి సూర్యపేట రహదారిపై ధర్నా నిర్వహించగా స్థానిక ఎమ్మార్వో వచ్చి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలులో జాప్యం జరగకుండా చూస్తానని చెప్పినప్పటికిను ధాన్యం కొనుగోలు వేగవంత కాకపోవడంతో విసుకు చెందిన చెందిన రైతులు ఇలా జెసిబిలు ట్రాక్టర్ల సహాయంతో వేరే ప్రాంతాలకు ధాన్యాన్ని తరలిస్తున్నారు.

పంట చేతి కొచ్చి విక్రయించే వరకు రైతన్నలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా సమస్యలు అలాగే ఉన్నాయని రైతులు పేర్కొంటున్నారు. ప్రతీ సీజన్‌లోనూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడుతున్నారు. టార్పాలిన్లు లేకపోవడంతో అకాలవర్షాలతో ధాన్యం తడిసి ముద్దవుతోంది. ధాన్యాన్ని ఆరబోసేందుకు చాలి నంత స్థలం లేకపోవడంతో తేమ సమస్యను ఎదుర్కొం టున్నారు. తేమ శాతం సాకుగా చూపి కేంద్రాల నిర్వాహకులు కొర్రీలు పెడుతున్నారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలోనూ రైతులు అవస్థలు ఎదుర్కొంటు న్నారు. రైస్‌మిల్లులకు తీసుకు వెళ్లిన తర్వాత మిల్లర్లు ధాన్యం సరిగా లేదని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారు. ఇలా అడుగడుగునా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యలపై పౌరసరఫరాల శాఖ అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిపెట్టడం లేదు.

**పొంచి ఉన్న వాన గండం!**

ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అడపా దడపా అకాల వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే మూడు, నాలుగు రోజులపాటు వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట ఎక్కడ వానపాలై పోతుందోనని ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యాన్ని సర్కారు వెంటనే కొనుగోలు చేసి ఉంటే, రైతులకు ఈ టెన్షన్ ఉండేది కాదు. వర్షాలు పడితే, తడవకుండా ధాన్యాన్ని కాపాడుకొనేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదు

### గోనె సంచుల కొరత ?

గోనె సంచులు, లారీల సమస్య ప్రతీ సారీ వేధిస్తూనే ఉంది. ధాన్యం కొనుగోళ్లకు సంచుల కొరత లేదని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో సమస్య తీవ్రంగానే ఉంది. ఈ విషయంలో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. సంచులు లేవనే నెపంతో కొనుగోళ్లను నిలిపి వేసిన సందర్భాలున్నాయి. లారీల కొరత కారణంగా కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను తరలించక పోవడంతో అకాల వర్షాలకు తడుస్తున్నాయి. తడిసిన ధాన్యాన్ని తీసుకోవడానికి మిల్లర్లు తిరస్కరిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో జీవో ప్రకారం అయిదుగురు సిబ్బంది ఉండాలి. కేవలం ఒకరిద్దరితో కొనుగోళ్లు చేస్తుండడంతో ఆలస్యం జరుగుతోంది.





# హైడ్రా అంటే కొందరికి కడుపు మంట

- ఆక్రణదారులను అడ్డుకోవడానికే హైడ్రా
- బుద్ద భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్ ప్రభుత్వం
- హైడ్రా వెనక్కి తగ్గేది లేదు
- చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదు
- 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ద భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్ద వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు.

మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మీతోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
09.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## శంకర్, పాకిస్థాన్ ప్రధాని షరీఫ్‌లకు అమెరికా మంత్రి మార్కో రుబియో ఫోన్

భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో అమెరికా మంత్రి మార్కో రూబియో టెలిఫోన్‌లో మాట్లాడారని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ అధికార ప్రతినిధి టామీ బ్రూస్ వెల్లడించారు. ఈ సంభాషణలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశాలతో పాటు, భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న పరిస్థితులపై ప్రధానంగా చర్చ జరిగిందని తెలిపారు. భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తక్షణమే తగ్గించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా రూబియో నొక్కిచెప్పారని టామీ బ్రూస్ తన ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలకు అమెరికా పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారని పేర్కొన్నారు. ఇరుపక్షాల మధ్య సమాచార మార్పిడిని మెరుగుపరిచేందుకు నిరంతర ప్రయత్నాలను కొనసాగించాలని రూబియో ప్రోత్సహించినట్లు వివరించారు. ఇటీవల పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి పట్ల రూబియో తమ ప్రగాఢ సంతాపం పునరుద్ఘాటించారని టామీ బ్రూస్ తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌తో కలిసి పనిచేయడానికి అమెరికా కట్టుబడి ఉందని ఆయన మరోసారి స్పష్టం చేసినట్లు తెలియజేశారు.మరోవైపు, పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్‌కు కూడా మార్కో రుబియో ఫోన్ చేశారు. ఉద్రిక్తతలను వెంటనే తగ్గించాలని భారత్‌తో పాటు పాకిస్థాన్‌కు పిలుపునిచ్చారు.ఈరోజు సాయంత్రం పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో జమ్ము కశ్మీర్‌లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడిలో భారత్‌కు ఎలాంటి నష్టం వాటిల్లలేదని రక్షణ విభాగం ప్రకటించింది.



## స్వచ్ఛవేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

- ప్రారంభించిన డిసిపి సురేష్ కుమార్

**కూకట్ పల్లి, విశాలభారతి:** సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిని దృష్టిలో పెట్టుకుని బాలానగర్ డివిజన్ లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు పోలీస్‌శాఖ, ఎన్జీవోల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛవేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని అని పోలీస్ స్టేషన్ ల దగ్గర స్వచ్ఛమైన నీటిని అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ రాజేష్, ఎస్సైలు, స్వచ్ఛవేద ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## 800 మంది రోగులకు అన్నదానం

**హైదరాబాద్, విశాలభారతి:** అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 800 మంది పేద రోగుల సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సెంట్రల్ క్రీడా కార్యదర్శి బొల్లిగిద్ద శంకర్, సభ్యుడు శ్రీనివాస గౌడ్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, హైదరాబాద్ జిల్లా సభ్యుడు ఖలీద్ అహ్మద్, వైదిక శాస్త్ర, ముకీమ్ ఖురేషి, శ్రీధర్ నాయుడు, హైదరాబాద్ సిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి. శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీ ఆర్ఓ. మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తఫా షరీఫ్, ఈ.ఎస్.ఐ యూనిట్ అధ్యక్షుడు రాజ్ కుమార్, మహ్మద్ హబీబ్ చావుష్, మహ్మద్ అబ్దుల్ ముస్తఫా పాల్గొన్నారు. తల్లిదండ్రుల పేరు మీద వివిధ ఈ కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా వ్యక్తం చేస్తూ తన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు తోటి ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు డాక్టర్ ముజీబ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేయొద్దు

- దేశ భద్రతకు వ్యతిరేకంగా మాట్లాడవద్దు.
- అనుమానాస్పద వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలి.
- శాంతిభద్రతల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా పోలీసు విస్తృత తనిఖీలు.
- కె. నరసింహ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా.

**సూర్యాపేట,విశాలభారతి:** దేశ సరిహద్దుల వెంట ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో పోలీస్ శాఖ పౌరుల రక్షణ, శాంతిభద్రత రక్షణలో ముందస్తు భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా సెక్యూరిటీ సిబ్బంది డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది బస్టాండ్ లు, జాతీయ రహదారి, ఫ్లై ఓవర్లు, వ్యాపార సముదాయాలు, ముఖ్యమైన కూడళ్ల వద్ద హై సెక్యూరిటీ తనిఖీలు నిర్వహించారని అన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా సిబ్బందిని అందరినీ అప్రమత్తం చేశామని, ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా పోలీసులకు సెలవులు రద్దు చేసి 24 గంటలు విధుల్లో ఉండేలా ఆదేశాలు చేశామని తెలిపారు. ముఖ్య పట్టణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరులు దేశ భద్రతకు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎవరు కూడా సోషల్ మీడియా నందు అనుచిత పోస్టింగులు కానీ అనుచిత వ్యాఖ్యలు కానీ పెట్టొద్దని తెలిపారు.బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు గుర్తించడంలో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దని కోరారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పదార్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు

# ఆకాశం వైపు అక్రమ నిర్మాణం

- హయత్ నగర్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ అధికారి చర్యలేవి?
- అక్రమ నిర్మాణాలకు అడ్డాగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్.
- అనుమతులు లేకుండానే వెలుస్తున్న భారీ వాణిజ్య నిర్మాణం
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి,
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లాన్ అధికారులు.
- జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో అడ్మినిస్ట్రేషన్ అట్టర్ ప్లాప్.






బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ టీచర్స్ కాలనీలో కావేరి కర్రీస్ పాయింట్ పక్కన ఓ బహుళ భారీ వాణిజ్య అక్రమ నిర్మాణం.

**ఎల్బీనగర్ విశాలభారతి:** ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడనే సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణా లతో జీహెచ్ఎంసీ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ లో టీచర్స్ కాలనీ రోడ్ కావేరి కర్రీస్ పాయింట్ పక్కన దర్జాగా ఆక్రమ భారీ వాణిజ్య నిర్మాణం సెల్లారు మరియు నాలుగు కమర్షియల్ ఫ్లోర్స్ చేపడుతున్నారు. దీంతో జీహెచ్ఎంసీ ఆదాయానికి భారీగా గండి పడుతున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు అందిన అక్రమ కట్టడంపై అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని సర్వతా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాసులకు కక్కుర్తిపడి కూల్చివేతలపై చర్యలకు అధికారులు వెనుకంజ వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులు ఆదిలోనే కొరడా ఝూలి పించక పోవడంతో ఇతరులు కూడా అక్రమ నిర్మాణాలను ఆదర్శంగా తీసుకొని నిర్మాణాలు చేపడుతున్నారని వినికిడి. అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి మిన్నకుండిపోతున్నారని తరువాత తమ పని పూర్తి చేసుకోవచ్చనే ధోరణిలో అక్రమ నిర్మాణాలకు బీజం వేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. డివిజన్ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు అధి కారుల కనుసనల్లోనే వెలుస్తున్నాయని కూడా ప్రజల, కాలనీవాసుల నుండి బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ సంపాదనకు ఆలవాటుపడ్డ అధికారులే ప్రభుత్వ ఆదాయానికి గండిపెడుతూ వారి జేబులు నిండే ప్రక్రియను ప్రోత్సాహిస్తున్నారని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు. బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ యథేచ్ఛగా ఆక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు చేపడుతారా? లేదా ? అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్,టౌన్ ప్లానింగ్ ఏసీపి నిద్ర మత్తును వీడి ఆక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపిస్తారో లేక తమకేమీ పట్టదన్నట్లుగా వ్యవ హరిస్తారో వేచి చూడాలి మరి.

అక్రమ నిర్మాణాల మరో కథనం రేపటి కథనంలో

## ప్రొ. భూర్గుల సందీప్త కు అవార్డ్




**విశాలభారతి, ఓయూ:** మలేషియాలో జరుగుతున్న అంతర్జాతీయ బయోలాజికల్, కమికల్, క్లినికల్ సైన్సెస్ సదస్సులో ఓయూ ప్రొపెసర్ ప్రొ. సందీప్త బూర్గుల మహిళా ఆవిష్కర్త అవార్డును అందుకుంది. మెలకాలోని మణిపాల్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో ప్రతి ఆరుగురిలో ఒక రోగిని ప్రభావితం చేసే ప్రాణాంతకస్థితి సెప్సిస్ ను అత్యంత సరసమైన ధరకు నిర్ధారించే ప్రక్రియను ఆవిష్కరించినందుకు గాను ప్రొఫెసర్ సందీప్తకు ఈ అవార్డు దక్కింది. బంగారు నానోపార్టికల్ ఆధారిత ప్రక్రియకు ఆమె మార్గనిర్దేశం చేసింది. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వంటి తక్కువ వనరుల సెట్టింగులో ఉపయోగం కోసం రూపొందించబడి ఈ రోగ నిర్ధారణ సాధనం సెప్సిస్ గుర్తింపులో విప్లవాత్మక మార్పులు తీసుకురావటమే కాకుండా ఎంతో మంది ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడనుంది. ఈ సాంకేతికతని ఇతర పరిశోధకులు ఎం.వి. ఎస్ సంధ్య, రమేష్ కాండె ల సహకారంతో అభివృద్ధి చేశారు. మలేషియాలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సుకు భారత్ తో పాటు మలేషియా, జర్మనీ, అమెరికా, ఇటలీ సహా ఆయా దేశాల నుంచి 200 మంది పరిశోధకులు పాల్గొన్నారు. సదస్సులో 90 కి పైగా హై ఇంపాక్ట్ ప్రెజెంటేషన్లు జరిగాయి. ఆమెకు గతంలో పలు అవార్డ్స్ అందుకున్నారు. పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆదరణ ఆశ్రమంలో అనాధ పిల్లలకు ఆదరణ కరువు

- ఆశ్రమం పేరుతో కోట్ల రూపాయల దందా చేస్తున్నట్టు జాడి మాధవరావుపై ఆరోపణలు.









**ఎల్బీనగర్ విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్లోని సరూర్నగర్ డివిజన్లో కృష్ణానగర్ లో ఉన్న ఆదరణ సామాజిక సేవ సంస్థ ఆశ్రమము గత కొన్ని సంవత్సరాల నుండి అనాధలకు సేవలు అందించాలి అనే సేవ సేవాదుకేప్రదంతో ఏర్పడి నేడు అక్కడ అనాధ పిల్లల ఆకలి కేకలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఆశ్రమం నిర్వహించే వ్యక్తి ఆశ్రమం మంచి చెడు విషయాల కంటే అభివృద్ధి కంటే తన వ్యక్తిగత స్వార్ధం, ఎదుగుదల, సొంత లాభార్జనే ధ్యేయంగా పనిచేయడం అక్కడ ఆకలి కేకలు వినబడుతున్నాయి. ఇక వివరాల్లోకి వెళితే సామాజిక సేవ ముసుగులో కొన్ని సంవత్సరాల క్రితం 2005లో అమృత ఆదరణ సామాజిక సేవ సంస్థ అనే సంస్థ రిజిస్ట్రేషన్ చేసి అనాధలకు సామాజిక సేవ చేస్తానని చెప్పుకుంటూ చాలా మంది దాతలు నుండి దండిగా డబ్బులు దం డు క పో వ డం అలవాటు చేసుకున్న ఈ సంస్థ యజమాని జాడి మాధవరావు నేడు కోట్లకు పడగలెత్తారు. అనాధ వృద్ధాశ్రమం కాబట్టి ప్రజలందరూ వారి వారి కుటుంబంలో ఏ శుభకార్యము జరిగినా వారి జ్ఞాపకార్ధము వృద్ధులకు భోజన వసతి ఏర్పాటు చేస్తారు చనిపోయిన వారి జ్ఞాపకార్ధము పుట్టినరోజు సందర్భంగా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా వృద్ధులకు ఆశ్రమంలో మంచి భోజనము ను ప్రజలు ఏర్పాటు చేస్తారు.ఓ ఆశ్రమం నిర్వహించాలంటే తనకు చేతనైనంత సహాయంతోని దాతల సహాయంతో అనాధల ఆకలి మూడు పూటలా భోజనం అందించాలి. కానీ ఈయన గారు ఆశ్రమం పేరు చెప్పి భారీగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలలో కూడా ఆశ్రమం పేరుతో డబ్బులు వసూలు చేస్తూ కోట్లు గడిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అనాధ పిల్లల ఆశ్రమం పేరుతో వచ్చిన డబ్బులతో తనకు నచ్చినట్టుగా కరీంనగర్, గజ్వేల్, సిద్దిపేట, ఇతర ప్రాంతాల్లో భారీగా పెద్దపెద్ద పెట్టుబడులలో తన షేర్లు పెట్టి అనాధ పిల్లలను మోసం చేస్తూ తను మాత్రం దర్జాగా బతికేస్తున్నారన్న ఆరోపణలు గుసగుసలు వినపడుతున్నాయి.

(అనాధ ఆశ్రమంలో ఫీజులు ఎందుకు వసూల్ చేస్తారు? పూర్తి వివరాలు రేపటి కథనంలో)

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
09.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఐపీఎల్ మ్యాచ్ మధ్యలోనే నిలిపివేత

భారత్, పాకిస్థాన్ మధ్య దాడులు, ప్రతిదాడుల పర్వం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. ఇవాళ భారత్... పాకిస్థాన్ నగరాలపై నిప్పులు చెరిగిన నేపథ్యంలో, పాకిస్థాన్ జమ్మూ, రాజస్థాన్ ప్రాంతాలపై దాడులకు తెగబడింది. పాక్ దాడులను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. కాగా, సరిహద్దుల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొనడంతో... ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ ను మధ్యలోనే నిలిపివేశారు. ఐపీఎల్ మ్యాచ్ అర్ధంతరంగా రద్దు కావడం ప్రస్తుత ఉద్రిక్తత పరిస్థితులకు అద్దం పడుతోంది. మ్యాచ్ ను అధికారులు నిలిపివేసే సమయానికి పంజాబ్ కింగ్స్ 10.1 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది.



## మెండోరాలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపన

**బాల్కొండ,విశాలభారతి:**



భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సాయిబాబా మందిరంలో విగ్రహ ప్రతి ష్టాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.వేద పండితులు ప్రవీణ్ శర్మ బృందంతో పాటు మెండోరా ఆస్థాన పండితులు నరేందర్,ప్రకాష్ శర్మల చేత గత మూడు రోజులుగా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన, యంత్ర ప్రతిష్టాపన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.విగ్రహ ప్రతిష్టాపన అనంతరం అభిషేకం, పూర్ణాహుతి ,మంత్రపుష్పం సమర్పణ కార్యక్రమాలను చేపట్టారు.అంతకుముందు దీపారాధన,పుణ్యాహవాచనం నవగ్రహ పూజ చేపట్టారు. శ్రీ సాయిబాబా విగ్రహంతో పాటు గణపతి, శివలింగం,దత్తాత్రేయ స్వామి విగ్రహాలను కూడా ఆలయంలో ప్రతిష్ఠించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గౌరు రాజన్న, ఉపాధ్యక్షులు గుడిసె సాయి బాబా,కోశాధికారి గాజారి గంగారెడ్డి,డిసిసి డెలిగేట్ కుంట రమేష్,మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఎంపీటీసీ ఆరెలావణ్య రవీందర్,గాడి వేణు,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,వివిధ కుల సంఘాల పెద్దలు, మహిళలు,గ్రామ ప్రజలు తోపాటు చుట్టుపక్కల ఉన్న కోనసముందర్,దేవన్‌పల్లి, నర్సాపూర్,ఇనాయత్ నగర్, బషీరాబాద్,బాబానగర్,భీమ్‌గల్ గ్రామాలకు సంబంధించిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- టీబీ రోగులుపోషకాహారం ఔషధాలు తప్పనిసరిగా తీసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట,విశాలభారతి:**




సూర్యాపేట జిల్లాను టీ బీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటుచేసిన బ్రోస్ ఫౌండేషన్, ఆప్టిమస్ ఫార్మాషూటికల్ సెగ్మెంట్ఫా ర్మసిటికల్ లోక్ భారతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ ద్వారా టి బీ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం లోపం వలన టీవీ వస్తుంది కాబట్టి వైద్య సిబ్బంది టీవీ రోగులను గుర్తించి బలమైన ఆహారం, వైద్యం, న్యూట్రిషన్ కిట్లను ఉచితంగా అందించాలని టీవీ రోగుల కొరకు ప్రధానమంత్రి టీబి ముక్తా భారత్ అభియాన్ పీఎం టీబీ ఎంబీఏ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగినదని, టీబితో ఇబ్బంది పడేవారు తప్పనిసరిగా ఆరు నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు. నిక్షయ శివిర్ ద్వారా టిబి రోగులకి అవగాహన టిబి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీలు ఇండస్ట్రీ వారు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షేత్రగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా బ్రోస్ ఫౌండేషన్ ద్వారా 4684 కిట్స్, ఆప్టిమస్ ఫార్మాసిటికల్స్ సెగ్మెంట్ లోక్ భారతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా 1429 కిడ్స్ టీబీ పేషెంట్లకు అందించడం జరిగింది. ఈ కిట్ నందు ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, మూడు కేజీల బియ్యం ఒక్కో టిబి పేషెంట్ కి అందించడం జరిగింది. పోషకాలతో కూడిన ఆహారం మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి, టిబి ప్రోగ్రాం అధికారినీ డా. నాజియా, డా. వెంకట పాపిరెడ్డి పలమరాలజిస్ట్, డాక్టర్ శ్రీశైలం, డిపిఓ ఉమా, సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకి మీ సేవ ద్వారా దరఖాస్తులు

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట,విశాలభారతి:**



తెలంగాణ ప్రభుత్వం భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకమైన భూభారతి (భూమిలో హక్కుల రికార్డు) చట్టం 2025 ను రూపొందించటం జరిగిందని, చట్టం అమలులో భాగంగా రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ సహాయం కోసం జిల్లాలో లైసెన్స్ సర్వేయర్‌లకు శిక్షణ ఇవ్వడానికి లైసెన్స్ సర్వేయర్ ల నుండి దరఖాస్తులను మీ సేవ ద్వారా తేది:552025 నుండి 17 052025 వరకుఆహ్వానించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇచ్చిన తదుపరి జిల్లాల్లో లైసెన్స్ సర్వేయర్లుగా నియమించబడుతుందని కలెక్టర్ వెల్లడించారు. లైసెన్స్ సర్వేయర్లకి 26.05.2025 నుండి 26.07.2025 వరకు (50 పని దినాలు) శిక్షణ ఇవ్వటంజరుగుతుందని, సర్వేయర్లు1752025 తేది లోపున మీసేవ సెంటర్ ద్వార ధరఖాస్తు చెసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



## ఐకెపి కేంద్రాలలో రైతాంగం సమస్యలు పరిష్కరించాలి

- సూర్యాపేట కలెక్టరేట్ ముందు రైతుల ధర్నా.

**సూర్యాపేట, విశాలభారతి:**

ఐకెపి కేంద్రాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లు నాగార్జున రెడ్డి, దండ వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి కేంద్రాలు ప్రారంభమై రెండు నెలలు అయినప్పటికీ ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నేటికీ పూర్తిస్థాయిలో కొనుగోలు చేయలేదని ఆరోపించారు. ఐకెపి కేంద్రాలలో బస్తాల, లారీల కొరత మూలంగా కొనుగోలుకు తీవ్ర జాప్యం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట అయిన ధాన్యం మిల్లుల వద్ద దింపుకోని సందర్భంగా బాగా ఆలస్యం అవుతుందన్నారు. ఐకెపి కేంద్రాలకు మూడు, నాలుగు రోజులకు లారీలు వస్తున్నాయని, ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా ఐకెపి కేంద్రాలలో వరి ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాల ద్వారా అమ్ముకున్న వరి ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని కోరారు. తరుగు పేరుతో రైతులు తెచ్చిన ధాన్యాన్ని కోత విధించడాన్ని ఉపసమరించుకోవాలన్నారు. ఐకెపి కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్వి నందాలాల్ పవర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, దేవరం వెంకటరెడ్డి, కొప్పుల రజిత, మేదర మెట్ల వెంకటేశ్వర రావు, పళ్ళ సుదర్శన్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మందడి రామిరెడ్డి, మేరెడ్డి కృష్ణారెడ్డి, సుందరి వీర రాఘవయ్య, వనం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యలకు భూ భారతీతో పరిష్కారం

- ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి

**కీసర, విశాలభారతి:**

మేడ్చల్ జిల్లా కీసర మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద భూ భారతి చట్టం 2025 కార్యక్రమం నాలుగవ రోజు గురువారం కీసర దయారా, హరిదాస్ పల్లి గ్రామంలో నిర్వచించిన రెవెన్యూ అధికారులు. కీసర ఆర్డీఓ వెంకట్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ధరణి అప్లికేషన్ పెండింగ్ లో ఉన్న భూ భారతిలో భూ సమస్యపై దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. కీసర దయారాలో 97 హరిదాస్ పల్లిలో 19 దరఖాస్తులు వచాయని తెలిపారు.ఇప్పటి నుండి తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలు ఏమి ఉన్న భూ భారతీలోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు.రోజు వారిగా ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయి అలాగే వచ్చిన దరఖాస్తులను విడి విడిగా చేయడం జరుగుతుందన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డెస్క్ టీమ్ తో భూ భారతీలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్కర్టుని చేయడం జరుగుతుంది.వచ్చిన దరఖాస్తులో కోర్టు కేసులు ఉన్నాయా లేదా అని పరిశీలించి లేని వాటికి నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. నోటీసులు ఇచ్చాక ఏడు రోజుల్లో దరఖాస్తు ధరుడి సమస్య పరిష్కరించడం జరుగుతుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్ కుమార్,అర్ ఐ లు రమేష్,విశ్వనాథ్ మండల స్థాయి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## సాక్షి ఎడిటర్ ఇంటిపై పోలీసుల దాడి అన్యాయం

- పేటలో జర్నలిస్టు సంఘాల రాస్తారోకో

**సూర్యాపేట,విశాలభారతి:**

విజయవాడలో సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసుల దాడి అన్యాయమని జర్నలిస్టు సంఘాల నాయకులు మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రం లోని స్థానిక వాణిజ్య భవన్ సెంటర్‌లో వివిధ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘాల నాయకులు ఐతగాని రాంబాబు, బంటు కృష్ణ మాట్లాడుతూ పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాలు పత్రికలపై పెత్తనం చెలాయించాలని చూడడం సమంజసం కాదని ఖండించారు. అక్రమ అరెస్టులతో పత్రికలు, జర్నలిస్టులను అణచివేయొచ్చన్న అపోహలో తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నడుస్తున్నాయని తెలిపారు. ఎలాంటి నోటీసులు లేకుండా విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడులు చేయడాన్ని సూర్యాపేట జర్నలిస్టుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. మీడియాను అణచివేయాలని చూస్తే ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలపై దాడిచేసి ఏ పార్టీ, ప్రభుత్వం వల్ల కాదన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం రాజ్యాంగం కల్పించిన భావస్వేచ్ఛ ప్రకటనపై దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు సేవ చేయాలే తప్పా పత్రికలు, పత్రికల ఎడిటర్లపై దాడులు చేయడం అన్యాయమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సాక్షి ఆర్‌సీ ఇంచార్జి వర్దెల్లి అరుణకృష్ణ, సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ అనమాల యాకయ్య, వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు రెబ్బ విజయ్, ఊట్కూరి రవీందర్, బచ్చు పురుషోత్తం, ఫకీరు సైదిరెడ్డి, ఉయ్యాల నర్సయ్య, శ్రీనివాస్, బొడ్డు నాగరాజు, దుర్గం బాలు, అహ్మద్‌పాషా, చవగాని నాగరాజు, తండు సైదులు, గునగంటి అంజయ్య, తొండల నాగరాజు, రామచందర్‌రాజు, జలగం మధు తదితరులు పాల్గొన్నారు.



## పల్లకి సేవలో పాల్గొన్న ఉప్పల

**ఎల్బీనగర్, విశాలభారతి:**

వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం కొత్తపేటలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పల్లకి సేవలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మొగుళ్ళ పల్లి ఉపేందర్ గుప్త , చింతల బాలరాజు,నవీన్ ,మంజుల తదితరులు పాల్గొన్నారు.



## కబ్జాకు గురైన చిదంకుంటను కాపాడండి

- కుంటను సైతం వదలని రియల్టర్లు.
- బిఆర్ఎస్ నేత నరేందర్ రెడ్డి.

**కీసర, విశాలభారతి:**

కీసర దయారా గ్రామంలో భూ భారతీ రెవెన్యూ సదస్సులో చిదంకుంట పై ఫిర్యాదు చేసిన రామిడి నరేందర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు.ఈ సంధర్బంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నంబర్ 249లో రికార్డు ప్రకారం మొదట సెత్వార్లో పోరంబోకు గా ఉన్న భూమి తర్వాత చీదంకుంటగా వాడుకలోకి వచ్చింది.పోరంబోకు గా ఉన్న భూమిని పట్టాగా మార్చరూ.ఈ వ్యవహారంపై ఇప్పటికీ అయిన అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలెనని నరేందర్ రెడ్డి కోరారు.ప్రస్తుతం ఇప్పుడు ఈభూమిలే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చారు ఇప్పుడు కొందరు ఈ చిదంకుంటలో కొందరు నిర్మాణాలు చేపట్టారు వాటినీ తక్షణమే నిలిపివేయాలి అని అన్నారు.ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో హైడ్రా పేరుతో కొత్త చట్టం తెచ్చారు అని గుర్తు చేశారు.హైడ్రా ముక్య ఉద్దేశం కుంటలు,చెరువులు కబ్జాలు చేస్తే ఉపేక్షించోద్దని అన్నారు. ఈ భూమిపై ఇంతవరకు జారీ అయిన అన్ని పట్టాదారు పుస్తకాలను రద్దు చేయాలీ అలాగే జరిగిన అన్ని లావాదేవీలను రద్దు చేయాలని అన్నారు. చీదంకుంటను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని దాని పరిరక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కీసర మండల బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ నాయకపు వెంకటేష్,కీసర బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కదండి హనుమంత్ రెడ్డి,కుమ్మరి ఆంజనేయులు,దుర్గేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
09.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# నీటిని అమ్మడం కొనడం నేరంగా భావించే రోజున రావాలి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నీటిని అమ్మడం కొనడం నేరంగా భావించే రోజులు రావాలని ఇంద్ర ఆర్కే అసోసియేషన్ ప్రెసిడెంట్ నరసింహచారి అన్నారు.
సామాజిక సేవలో భాగంగా ఇంద్ర ఆర్కేడ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దాతల సహాయంతో స్ట్రీట్ నెంబర్ 8, హబ్సిగూడ లో గురువారం ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రం ఏర్పాటులో ప్లెక్సీ పై ఉన్న " నీటిని అమ్మడం కొనడం నేరంగా పరిగనించే రోజులు రావాలని ఆశిస్తూ.. అని ఉన్న నినాదం చూపారులను, పాదాచారులను ఆకర్షిస్తూ ఆలోచింపచేసేది గా ఉంది.ఈ కార్యక్రమానికి ఇంద్ర అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇ.నరసింహ చారీ సెక్రటరీ శ్రీమతి సరళ ట్రెజరర్ జగదీశ్వర్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ ప్రభాకర్ రెడ్డి , టిఆర్ఎస్ పార్టీ హబ్సిగూడ జనరల్ సెక్రటరీ సోమిరెడ్డి , ఎక్స్ కౌన్సిలర్ కైలాషపతి, శాంతి కుమార్ దాతలు జయరాం ,సీమ, శ్రీవాస్తవ, ఎన్ వి ఎస్ ఎస్ మూర్తి,హరి హర వర్మ, ప్రియారంజన్, శ్రీ లక్ష్మి, ప్రీతీ, అపర్ణ, రియాంష్, రిషాన్, క్రీషిక కమలాశ్రీ,ఆరుష్, సాయి దుర్గ, మహేశ్వరీ పాల్గొన్నారు.



# ఘనంగా పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదిన వేడుకలు

**దేవరుప్పల, విశాలభారతి:**

జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు దయాకర్ రావు గారి సన్నిహితులు, పల్లా. సుందర్ రాంరెడ్డి జన్మదినం సందర్భంగా నేడు మాజీమంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలుసుకోగా వారు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్, గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, మండల నాయకులు ఏలా సుందర్, గడ్డం రాజు, కూతటి నర్సింహులు, అలకుంట్ల యాదగిరి, పెద్దమాడూర్ ఎంపీటీసీ గిరి, కృష్ణ సామ్రాట్ అరుణ్, అన్నారపు యాదగిరి, పాల్గొని జన్మదిన వేడుకలు జరిపారు.

# వేసవిలో ఊరు వెళ్తున్నారా... జరభద్రం

- **ఎస్ఐ రాజకుమార్**

**పినపాక, విశాలభారతి:**



వేసవి సెలవుల్లో ఇళ్ళకు తాళాలు వేసి విహారయాత్రలకు, పెళ్లిళ్లకు, బంధువుల ఇళ్లకు వెళుతున్నారా అయితే దొంగలుంటారు జాగ్రత్త అని, కనీస జాగ్రత్త చర్యలు తీసుకొని ఊరెళ్లడం మంచిదని ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. సెలవుల్లో యాత్రలు, సొంత గ్రామాలకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటిస్తే దొంగతనాలను నివారించవచ్చన్నారు. వేసవి సెలవుల్లో ఇంటికి తాళం వేసి ఊరెళ్లే ఇళ్లనే దొంగలు లక్ష్యం చేసుకొనే ప్రమాదం ఉందని, తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు తెగబడి దోచుకు వెళ్లిన సంఘటనలు జరుగుతున్నాయన్నారు. విహారయాత్రలకు, పెళ్లిళ్లకు, ఊరికి వెళ్లే వారు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి వెళ్తే ఇంటి పరిసర ప్రాంతాల్లో నిఘా పెట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. ఈ. బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ను సమర్థవంతంగా నిర్వహిస్తూ నిఘాను పటిష్టం చేస్తున్నామన్నారు. దొంగలు తాళం వేసి ఉన్న ఇళ్లను మాత్రమే ఎంచుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంటుందని కావున ఇంటి యజమానులు వారిపట్ల అప్రమత్తంగా ఉంటూ విధిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అందుకే విహారయాత్రలకు, ఊరికి వెళ్లేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించాలని ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో పక్కింటి వారితో పాటు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విలువైన ఆభరణాలు ఉంటే తమవెంత తీసుకువెళ్లాలని సూచించారు. రాత్రి సమయాల్లో గ్రామాల్లోకి వచ్చే అనుమానిత వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అత్యవసర సమయంలో 100 లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. మీరు ప్రయాణించే వివరాలను ఫేస్‌బుక్, వాట్సాప్ లలో పోస్ట్ చేయడం ద్వారా దొంగలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. నేరాలను అదుపు చేయడానికి పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# మాలమహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ

**చౌటుప్పల్, విశాలభారతి:**



పట్టణ కేంద్రంలోని షాదిఖానలో చౌటుప్పల్ మండల మాల మహానాడు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ,ఉపాధ్యక్షుడిగా జువ్వి రఘుపతి, సరిపెల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శి సంగం నరసింహులు, సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య, దొడీ యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనిమల్ల యాదయ్య సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధికారిగా మందారి మార్కు, మరో పదిమంది మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జువ్వి నరసింహ మాట్లాడుతూ చౌటుప్పల మండలంలో మాలలను చైతన్యం చేసి మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.తన ఎన్నికకు సహకరించిన మలమానాడు కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నరసింహ ఎన్నిక పట్ల పలువురు మలమాడు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 18 ఏళ్ల పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు

**గరిడేపల్లి, విశాలభారతి:**



18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటాం. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. 18 సంవత్సరాలు లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తాం. కార్ డ్రైవింగ్ నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలి. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పకుండా ధరించి వాహనాలు నడపాలని, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే హెల్మెట్ ఉంటే స్వల్ప గాయాలతో బయటపడే అవకాశం ఉంటుంది.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- **ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డా"రామ్ చంద్రునాయక్.**

**నర్సింహులుపేట, విశాలభారతి:**



మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో పార్టీ బలోపేతం భవిష్యత్తు స్థానిక సంస్థల ఎన్నికల పట్లతీసుకోవాల్సిన జాగ్రత్తలపైన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు, పిసిసి అబ్జర్వర్, రవళి రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే రామ్ చంద్రునాయక్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణ పార్టీ సిద్ధాంతం ప్రకారం కార్యకర్తలు నడుచుకోవాలని క్రమశిక్షణ పాటించకపోతే ఎలాంటి కార్యకర్తలైనా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెలో పెట్టి పార్టీ చూసుకుంటుందని వారు ఇతబోధ చేశారు. ప్రతి వార్డు నుండి బూతు నుండి క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తేనే ఎన్నికలు నిర్వహణలో ఈజీగా ఉంటుందని వారు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఎన్నిక గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలని వారి పేర్కొన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తించి స్థాయికి తగ్గ గౌరవపదమైన పదవులు ఇస్తామని వారు తెలిపారు. కార్యకర్తలు అధైర్య పడవద్దు అని దేశాన్ని ఉగ్రవాదులు పట్టిపీడిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్రాన్ని పింక్ పేడ్ ఆర్టిస్టులు సోషల్ మీడియాలో దుష్ట ప్రచారాలు చేసి ప్రజా ప్రభుత్వపై దుష్ప్రచారాలు చేస్తున్నారు గులాబీ మాటలు విని కెసిఆర్ కు మరోసారి నమ్మి మోసపోవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, గుండ గాని వెంకన్న, పొన్నం శ్రీకాంత్, దాశ్రు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, మండల సమన్యాయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ,డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట సురేష్, లింగారెడ్డి, రజనీకాంత్ ,అలవాల శ్రీనివాస్, గోపతండ మాజీ ఉపసర్పంచ్ రాజేందర్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు రామకృష్ణ, శ్రీనివాస్, ఉప్పలయ్య, మల్లయ్య, వీరన్న, అనిల్, నరేష్, ప్రవీణ్, మధుకర్ రెడ్డి, అవిలయ్య, ముఖేష్, యాదగిరి, బిక్షం, నవీన్, ఉపేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలు


**నర్సింహులపేట, విశాలభారతి:**



మండల కేంద్రంలోని కపిలగిరి కొండపై వెలసిన శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహస్వామి వారిఅధ్యయనోత్సవ బ్రహ్మోత్సవములు 10వ తేదీ నుంచి ప్రారంభం అందులో భాగంగా శ్రీ లక్ష్మీ నృరసింహ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నేడు స్వామి వారు గట్టెక్కుట కార్యక్రమం. నిర్వహించడం జరిగింది.ఈనెల 12న పౌర్ణమి రోజున స్వామి వారి తిరుకళ్యాణోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకటాక్షాలు పొందగలరు.

# ఎమ్మెల్యే వేముల బాల్కొండ పర్యాటణ వాయిదా

**బాల్కొండ,విశాలభారతి**



భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్త,యుద్ధ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో నేడు బాల్కొండ నియోజకవర్గంలో జరగాల్సిన పలు అభివృద్ధి ప్రారంభోత్సవ అధికారిక కార్యక్రమాలను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వాయిదా వేసుకుంటునట్లు,తదుపరి పర్యాటణ వివరాలు మళ్లీ వెల్లడించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి సామాన్య భారత ప్రజలను బలి తీసుకున్న నేపథ్యంలో భారత సైన్యం పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ఉగ్రవాదులను మట్టు బెట్టిన సంగతి తెలిసిందే.ఒక భారతీయుడిగా ఈ చర్యను సమర్థిస్తూ గర్విస్తున్నాని అన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు అనే సందేశం ఇస్తూ భారత సైన్యం నిన్న చేసిన వీరోచిత పోరాటాన్ని యావత్ భారతావని అభినందిస్తుందని తెలిపారు.ఉగ్రవాదంపై భారత సైన్యం చేస్తున్న పోరులో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అందరం ఏకమై మద్దతుగా నిలబడాలని కోరుకుంటున్నాని అన్నారు.ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఏర్పడిన యుద్ధ వాతావరణం దృష్ట్యా నేడు బాల్కొండ నియోజకవర్గంలో జరగాల్సిన పలు అభివృద్ధి ప్రారంభోత్సవ అధికారిక కార్యక్రమాలు వాయిదా వేసుకుంటున్నట్టు ఎమ్మెల్యే వేముల తెలిపారు.

# ఆపరేషన్ సింధూర్ సంబరాలు

**బాల్కొండ,విశాలభారతి:**



భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్లో తొమ్మిది ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసినందుకు పట్టణ కేంద్రంలో సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భీమ్‌గల్ పట్టణ అధ్యక్షుడు కనికరం కనికరం మధు మాట్లాడుతూ.... ఇక ముందు యుద్ధమే చేయవలసి వస్తే ప్రతి ఒక్క భారతీయ పౌరుడు ఒక జవాన్ లాగా మారి దేశానికి అండగా నిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర నర్సయ్య, బండారి లక్ష్మణ్ గౌడ్,సంధ్యా రాజు,పతాని ప్రవీణ్,అంజి, హరిప్రసాద్,నవీన్,అజయ్,గణ,ఈశ్వర్, సాయి,తదితరలు పాల్గొన్నారు.



# వ్యాపారస్తు లు వినియోగదారుల మన్ననలు పొందాలి

- **సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.**

**సూర్యాపేట,విశాలభారతి:**

యువత స్వశక్తితో ఎదుగుతూ.. వ్యాపారంలో వినియోగదారుల మన్ననలు పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో నూతనముగా ఏర్పాటుచేసిన శ్రీ శ్రీనివాస బగారా కిచెన్ రెస్టారెంట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలన్నారు. నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మార్కెట్ డైరెక్టర్ వీరన్న నాయక్, జిల్లా యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నాగుల వాసు, రుద్రంగి రవి, పందిరి మల్లేష్, అబ్దుల్ రహీం, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, నర్సింగ్ మహేష్, కోల నాగరాజు, చెంచల నిఖిల్ నాయుడు, నాని, గడ్డం వెంకన్న, నిర్వాహకులు దేవులపల్లి శివ సుమన్(సన్ని), సూర్య తేజ, కుటుంబ సభ్యులు శ్రీనివాసులు, రమణ తదితరులు పాల్గొన్నారు.



# చిన్న చేతులతో చిన్నారులు తండ్రి చితికి నిప్పు

- **ములుకనూరులో కన్నీటి ఘట్టం**

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

"నాన్నా..! నీవు మమ్మల్ని ఎందుకు వదిలి పెట్టావు?" ఈ పిలుపులతో చితిపై పడిన బాలికల రోదనలు గాలి కూడా ఆగిపోయేలా చేశాయి. తండ్రి మృతదేహాన్ని చూసి గుండెలు పగిలేలా ఏడుస్తూ, చివరికి చితికి నిప్పు పెట్టిన ఆ చిన్నారుల క్షణం ములుకనూరు గ్రామంలో హృదయ విదారకంగా మారింది. వివరాల్లోకి వెళితే ములుకనూరు గ్రామానికి చెందిన సుంచు సాంబరాజు (45) గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ, శరీరంలో ఒక కాలు తొలగించుకున్నాడు. గురువారం హనుమకొండలోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. భార్య సమత, ఇద్దరు కుమార్తెలు అక్షిత (9), శ్రీ వర్షిణి (11)తో కలసి ఉన్న ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. తండ్రి మృతితో శోకసంద్రంలో మునిగిన కుటుంబంలో, కుమారులు లేని పరిస్థితిలో చిన్నారులే తండ్రి అంత్యక్రియలు నిర్వహించాయి. కన్నీరు ఆరిపోని కళ్ళతో, చిన్న చేతులతో నిప్పు వెలిగించిన వారిద్దరూ గ్రామస్థుల ఉదయాన్నీ తాకారు. ఒక్కసారిగా అక్కడున్నవారంతా మూగబోయారు... హృదయాలు బాధతో గుల్లయ్యాయి. చిన్న వయసులోనే బాధ్యతను భుజాలపై వేసుకుని, తండ్రికి చివరి వీడ్కోలు తెలిపిన ఆ ఇద్దరు బాలికలు అందరి గుండెల్లో గాఢంగా నిలిచిపోయారు. ఈ ఘటన పట్ల పలువురు గ్రామస్థులు, సామాజిక వేత్తలు స్పందిస్తూ - "ఇది కేవలం ఒక అంత్యక్రియ కాదు... ప్రేమ, బాధ్యత, ధైర్యం కలగలిసిన ఒక సంఘటన" అని పేర్కొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# ఆ రోజు అందుకే ఏడ్చా..

సినిమాలతోనే కాకుండా ఏదొక విషయంలో నిరంతరం వార్తల్లో నిలుస్తూ ఉంటుంది మంచు ఫ్యామిలీ. ఈ మధ్య మంచు విష్ణు, మంచు మనోజ్ మధ్య ఆస్తి గొడవలు కుటుంబం దాటి రోడ్డెక్కిన విషయం అందరం చూశాం. అయితే ఈ గొడవల విషయంలో ఎప్పుడూ మంచు లక్ష్మి ఇన్వాల్వ్ అయి మాట్లాడిందీ లేదు, ఎవరికీ సపోర్ట్ గా నిలిచిందీ లేదు. ఈ గొడవలు జరుగుతున్న టైమ్ లోనే రీసెంట్ గా మంచు లక్ష్మి ఓ ఈవెంట్ లో పాల్గొనగా సడెన్ గా అక్కడికి వెళ్లి స్టేజ్ పై ఉన్న తన అక్క లక్ష్మిని సర్‌ప్రైజ్ చేశాడు మనోజ్. దీంతో లక్ష్మి ఒక్కసారిగా షాకై ఎంతో ఎమోషనల్ అయింది. ఆ టైమ్ లో మనోజ్ భార్య మౌనిక కూడా లక్ష్మిని ఓదార్చగా దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కూడా అయింది. అయితే ఆ రోజు అంత ఎమోషనల్ అయి కన్నీళ్లు పెట్టుకోవడానికి గల కారణాన్ని మంచు లక్ష్మి రీసెంట్ గా ఓ కార్యక్రమంలో తెలిపింది. ఆ రోజు తాను అక్కడున్నప్పుడు అందరూ ఫ్యామిలీలతో వచ్చారని, కానీ తన ఫ్యామిలీ నుంచి ఎవరూ రాలేదని, సడెన్ గా మనోజ్ ను అక్కడ చూసేసరికి సంతోషంతో ఎమోషనల్ అయ్యానని లక్ష్మి తెలిపింది. తన లైఫ్ లో మనోజ్ చాలా ఇరిటేటింగ్ క్యారెక్టర్ అని, చెప్పకుండా సడెన్ గా వచ్చి కనిపించడంతో షాక్ అయ్యానని, మన చుట్టూ ఎంతమంది ఉన్నా ఫ్యామిలీ మెయిన్ అని చెప్తూ ఎంతో ఎమోషనల్ గా ఆన్సర్ ఇచ్చింది మంచు లక్ష్మి. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతుండగా, ఈ సందర్భంగా మంచు లక్ష్మి తమ ఇంటి తగాదా గురించేమైనా మాట్లాడుతుందేమోనని తెలుసుకోవడానికి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





# సూర్య కొత్త మూవీ టైటిల్ అదేనా?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా కంగువా, రెట్రో మూవీలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఇప్పుడు మరిన్ని ప్రాజెక్టులను లైన్ లో పెట్టారు. అందులో ఒకటి ఆర్జే బాలాజీతో మూవీ(సూర్య 45 ). ఇప్పటికే అమ్మోరు తల్లి, వీట్ల విశేషం చిత్రాలతో గుర్తింపు సంపాదించుకున్న బాలాజీ.. ఇప్పుడు సూర్యతో సినిమా చేస్తున్నారు. ఫాంటసీ యాక్షన్ జోనర్ లో మూవీని ఆర్జే బాలాజీ రూపొందిస్తున్నారని కోలీవుడ్ సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. వైవిధ్యానికి పెద్ద పీటను ఎప్పుడూ వేసే సూర్య.. అదే కోవలో మరో సినిమా చేస్తున్నారని సమాచారం. అయితే డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఆ సినిమాలో సీనియర్ బ్యూటీ త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ ఆ విషయాన్ని అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఆ సినిమాలో ఆర్జే బాలాజీ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ సూర్య ప్రీ లుక్ పోస్టర్ రిలీజ్ చేయగా.. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. అయితే సూర్య 45 ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. సినిమాకు పెట్టెక్కరన్ అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు కొద్ది రోజుల క్రితం వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు వేట్టై కరుప్ప అనే టైటిల్ ను లాక్ చేసినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్వరలోనే మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారని సమాచారం. ఇక సినిమా విషయానికి వస్తే.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్.ఆర్. ప్రకాష్ రాజ్, ఎస్.ఆర్. ప్రభు గ్రాండ్ గా నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నారు. సాత్విక, యోగి బాబు, నట్టి వంటి పలువురు నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. మలయాళ భామ అనఘా రవి.. ఆ మూవీతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. రీసెంట్ గా ఇన్ స్టాగ్రామ్ లో ఆ విషయాన్ని వెల్లడించారు. సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. మొత్తానికి సూర్య, త్రిష, అనఘా రవి వంటి నటులతో రూపొందుతున్న మూవీపై అప్పుడే పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయ్యాయి. సూర్య ఫ్యాన్స్ కు ఫుల్ మీల్స్ లా మూవీ ఉండనున్నట్లు అర్థమవుతోంది. మరి సూర్య 45 ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.



# అది తట్టుకోలేక డిప్రెషన్ లోకి వెళ్లా

మోడల్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన శ్రీనిధి శెట్టి ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. కానీ ఆ గ్యాప్ లో కెరీర్లో ఎదగడానికి శ్రీనిధి చాలానే కష్టపడింది. తన జర్నీలో ఎన్నో బాధలను అధిగమించి ఈ స్థాయికి చేరానని చెప్పిన శ్రీనిధి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి కొన్నాళ్ల పాటూ డిప్రెషన్ లోకి కూడా వెళ్లిందట. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీనిధి తన తల్లి గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. శ్రీనిధి టెన్త్ క్లాస్ చదువుతున్నప్పుడే తన తల్లి చనిపోయిందట. ఆ షాక్ ను తట్టుకోలేక కొన్నాళ్ల పాటూ డిప్రెషన్ లోకి వెళ్లానని చెప్పిన శ్రీనిధికి ఆ టైమ్ లో ఇంట్లో ఉండాలనిపించలేదని, గతాన్ని మర్చిపోయేందుకు బెంగుళూరుకు వెళ్లానని, అయినా తల్లిని మర్చిపోలేకపోయానని, చాలా రోజులు ఆమెను తలుచుకుంటూ ఏడ్చానని, ఆ విషాదం నుంచి బయటపడటానికి చాలానే టైమ్ పట్టిందని, తల్లి చనిపోయాక తండ్రి తనకెంతో సపోర్ట్ గా నిలిచారని శ్రీనిధి తెలిపింది. ఇక బెంగుళూరుతో తనకున్న అనుబంధాన్ని చెప్తూ, అక్కడికి వచ్చాకే తన లైఫ్ పూర్తిగా మారిందని, జైన్ యూనివర్సిటీలో బీటెక్ అయిపోయాక కొన్నాళ్ల పాటు ఉద్యోగం చేశానని, మోడలింగ్ పై ఇంట్రెస్ట్ తో ఆ రంగంలోకి అడుగుపెట్టినట్టు చెప్పుకొచ్చింది. 2016లో మిస్ సుప్రానేషనల్ టైటిల్ గెలవడం, ఆ తర్వాత సినిమాల్లోకి వచ్చి పాన్ ఇండియన్ సినిమాల్లో నటించడం తలుచుకుంటే అంతా ఓ కలలా అనిపిస్తుందని శ్రీనిధి చెప్పింది. కెజిఎఫ్ మూవీతో హీరోయిన్ గా వెండితెర అరంగేట్రం చేసిన శ్రీనిధి కెజిఎఫ్2 తో మరింత పాపులరైంది. ఆ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ అయితే తెచ్చుకుంది కానీ స్టార్డమ్ మాత్రం సంపాదించుకోలేక పోయింది. కెజిఎఫ్ తర్వాత తమిళంలో విక్రమ్ తో కలిసి కోబ్రా చేయగా ఆ సినిమా ఆమెకున్న ఫలితాన్ని అందుకోలేకపోయింది.రీసెంట్ గా నేచురల్ స్టార్ నాని హీరోగా వచ్చిన హిట్3 సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టి ఆ సినిమాతో మంచి హిట్ తో పాటూ స్టార్డమ్ ను కూడా అందుకుంది. ప్రస్తుతం శ్రీనిధి టాలీవుడ్ లో సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న తెలుసు కదా సినిమాలో నటిస్తోంది. దీంతో పాటూ కన్నడలో కిచ్చ సుదీప్ తో ఓ సినిమాలో నటిస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.